# **ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.**

పత్రికా ప్రకటన. తేదీ.**28.05.2025**.

**ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ, కళాప్రపూర్ణ డా. నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్న నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి.ఎస్.గారు.**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ, కళాప్రపూర్ణ డా. నందమూరి తారక రామారావు (యన్.టి.ఆర్) గారి జయంతి సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు వారి కార్యాలయంలో డా. నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలవేసి వారు చేసిన సేవలను స్మరించుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ..... స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు (యన్.టి.ఆర్) గారు 1923, మే 28 వ తేదీన కృష్ణా జిల్లా, పామర్రు మండలంలోని, నిమ్మకూరు గ్రామంలో లక్ష్మయ్య, వెంకట రామమ్మ దంపతులకు జన్మించారని, పట్టుదలకూ, క్రమశిక్షణకు మారుపేరైన వ్యక్తిగా పేరుగాంచారని, తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి, విశ్వ విఖ్యాత నటసార్వభౌముడుగా బిరుదాంకితుడైన రామారావు గారు, తన 44 ఏళ్ళ సినిమా జీవితంలో 13 చారిత్రికాలు, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలు చేసారని, 1968 లో భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారం, 1978 లో ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేటు 'కళాప్రపూర్ణ ' స్వీకరించారని గుర్తు చేసుకున్నారు. ఎన్.టి.ఆర్.గారి క్రమశిక్షణ, పట్టుధల భావి తరాలకు స్పూర్తిదాయకమని, వారి నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.

తెలుగు జాతికి నందమూరి తారక రామారావు గారు అందించిన సేవలు అమోఘమని ప్రశంసించారు. రాజకీయంగా ఎన్నో రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన వ్యక్తి అని, ఎన్టీఆర్ గారి అసాధారణ జీవితం, దూరదృష్టితో కూడిన నాయకత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిపై గాఢమైన ముద్రవేసిందని అన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేతగా ఎన్టీఆర్ గారు నిలిచారని, ఆయన సినీ రంగానికి, రాజకీయ వేదికకు, సాధారణ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ గారితో పాటు సి. పి. ఓ అధికారులు, పోలీస్ అధికారులు, సి.పి.ఓ.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

@@@